నవభూమి
జిల్లా అనుబంధం
28 సెప్టెంబర్,2024 శనివారం | పేజీలు:5
www.epaper.navabhoomi.in

## మిస్సింగ్ కేసులను

# ఛేదించాలి



**నంద్యాల –నవభూమి:** బాల, బాలికల మిస్సింగ్ కేసుల్లో ఆధునిక సాంకేతికతను ఉపయోగించుకొని వారి ఆచూకీ తెలుసుకొని తల్లిదండ్రులకు అప్పగించాలని ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా సూచించారు. గురువారం నంద్యాల సబ్ డివిజన్‌కు సంబంధించిన నేర సమీక్షా సమావేశం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ నిర్వహించారు. జిల్లాలో నేర నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రాధాన్యత క్రమంలో వివరించారు. ఎస్పీ మాట్లాడుతూ బాధితులతో మర్యాదపూర్వకంగా మాట్లాడాలని సూచించారు. మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి అధికారి బాధ్యతతో పనిచేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్ కేసులు వాటి స్థితిగతులపై ఆరాతీశారు. అనంతరం పెండింగ్ కేసులకు సంబంధించిన ఫైళ్లను ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు. నిందితులకు శిక్ష పడాలన్నా.. బాధితులకు న్యాయం జరగాలన్నా నేర ఘటనా స్థల పరిశీలన, సాక్ష్యాధారాల సేకరణ, కేసు నమోదు, నిందితుల అరెస్ట్, దర్యాప్తు, చార్జిషీటు దాఖలు, కోర్టు ట్రయల్స్ వరకు సిబ్బంది ఎలా వ్యవహరించాలన్న దానిపై ఎస్పీ అవగాహన కల్పించారు. పట్టణాలతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో సైతం చిన్నపాటి సమస్యలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రాపర్టీ నేరాల నియంత్రణపై దృష్టి సారించాలన్నారు. విజిబుల్ పోలీసింగ్‌ను పెంచాలన్నారు. బీట్స్ రీ ఆర్గనైజ్ చేసి పట్టణాలతోపాటు మారుమూల ప్రాంతాలకు సైతం బీట్స్ తిరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. రౌడీషీటర్లపై ప్రత్యేకంగా నిఘా ఉంచాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో భేదాల్లేకుండా పనిచేయాలని సూచించారు. ప్రజల సమస్యలను తేలికగా తీసుకోవద్దన్నారు. పీజీఆర్ఎస్ పిటీషన్లపై నిర్దేశిత గడువులోగా చర్యలు తీసుకోవాలని, వాటిని జిల్లా పోలీస్ కార్యాలయానికి కూడా పంపాలని ఆదేశించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్‌పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. నంద్యాల సబ్ డివిజన్‌కు సంబంధించి నేరాలు జరిగే ప్రదేశాలను గుర్తించి ఆయా ప్రదేశాల్లో సీసీకెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది మారుతున్న చట్టాలకు అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో నంద్యాల డీఎస్పీ యుగంధర్‌బాబు, ఇన్‌స్పెక్టర్లు మోహన్‌రెడ్డి, విజయభాస్కర్, ఆదినారాయణ, ప్రియతంరెడ్డి, సబ్ డివిజన్‌లోని సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు బిజెపి

# సభ్యత్వాన్ని తీసుకోవాలి



## తోట సుధాకర్ ప్రసాద్ కాంస్య విగ్రహాన్ని

# ఆవిష్కరించిన జాయింట్ కలెక్టర్



**నెల్లూరు,సెప్టెంబర్ 27, (నవభూమి)::**కామ్రేడ్ తోట సుధాకర్ ప్రసాద్ 23వ వర్ధంతి సందర్భంగా నెల్లూరు నగరంలోని భక్తవత్సల నగర్ లో రెవిన్యూ భవనంకు కేటాయించిన స్థలంలో కామ్రేడ్ తోట సుధాకర్ ప్రసాద్ కాంస్య విగ్రహ ఆవిష్కరణకు ముఖ్య అతిథులుగా జాయింట్ కలెక్టర్ కే కార్తీక్,జిల్లా రెవెన్యూ అధికారి ఎస్ లావన్నలు పాల్గొని.. కామ్రేడ్ తోట సుధాకర్ ప్రసాద్ సతీమణి కామాక్షి,వారి కుటుంబ సభ్యులతో కలిసి కామ్రేడ్ తోట సుధాకర్ ప్రసాద్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ కామ్రేడ్ తోట సుధాకర్ ప్రసాద్ సేవలను గుర్తుచేసుకొని... ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సంఘం అధ్యక్షులు, ఏపీ జెఏసి అమరావతి చైర్మన్ బోప్పరాజు వెంకటేశ్వర్లు,ఏపీ ఆర్ ఎస్ ఏ జనరల్ సెక్రటరీ రామిశెట్టి వెంకట రాజేష్,నెల్లూరు రెవెన్యూ డివిజనల్ అధికారి ఏ మలోలా ఎస్.పి.ఎస్.ఆర్ నెల్లూరు జిల్లా రెవెన్యూ స%శీ%ఘ అధ్యక్షులు శ్రీ అల్లంపాటి పెంచల రెడ్డి,కార్యదర్శి శ్రీ కె. డానియల్ పీటర్ రావు,ఏపీ జెఏసి అమరావతి రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు,వీఆర్ఏ %డ% వీఆర్వో సంఘం నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



## దసరా నవరాత్రి ఉత్సవాలకు పసుపురాట



**మాడుగుల సెప్టెంబర్ 28 నవభూమి** మండల కేంద్రమైన మాడుగులలో శ్రీదేవి నవరాత్రి మహోత్సవాలలో భాగంగా శుక్రవారం గ్రామ పెద్దలు శ్రీదేవి ఆలయం వద్ద పసుపు రాటను నాటారు. అక్టోబర్ 12 న విజయదశమి ముగింపు ఉత్సవాన్ని నిర్వహించనున్నారు. నేటి నుండి మాడుగుల దేవి ఆలయం వద్ద పసుపు రాట వేయడం అనంతరం అమ్మవారి నవరాత్రి ఉత్సవాలకు పందిరి వేయడం వంటి అనేక కార్యక్రమాలను చేపట్టనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. నున్న శ్రీనివాస్ ఆచార్యులు (వాసు) ఆధ్వర్యంలో శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు పలు సాంస్కృతి కార్యక్రమాలను ఏర్పాటు చేయనున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సర్పంచ్ కళావతి , శ్రీనాథ్ శ్రీనివాసరావు జవ్వాది వరహాలు సూరిబాబు వర్మ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తారు రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు



**మాడుగుల సెప్టెంబర్ 28 నవభూమి** మాడుగుల మండలం లోని ఎల్.కృష్ణాపురం లోని స్థానిక ఎమ్మెల్యే బండారు సత్య నారాయణ మూర్తి తారు రోడ్డు ను ప్రారంభించారు. ఎల్.కృష్ణాపురం నుంచి కామకోటం మీదుగా కొండవీధి వరకు పంచాయితీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన తారు రోడ్డు ను గురువారం కొండవీధి వద్ద ప్రారంభించారు. ఈ తారు రోడ్డు నిర్మాణానికి మూడు కోట్ల పది లక్షల రూపాయలు ఖర్చు అయింది. ఈ తారు రోడ్డు నిర్మాణం వలన గిరిజన ప్రాంతాలకు రవాణా రహదారి సౌకర్యాలు మెరుగుపడ్డాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు , ఎంపీపీ వెంకట రాజారాం మాడుగుల టీడీపీ అధ్యక్షులు రంజిత్ వర్మ కూటమి నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు

**మాడుగుల సెప్టెంబర్ 28 నవభూమి** మాడుగుల మండలం లోని జలంపల్లి పంచాయితీ ఎల్.కృష్ణాపురం గ్రామం లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం లో స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లో ప్రజల అవసరాలను తెలుసుకొని కూటమి ప్రభుత్వం పనిచేసే ప్రభుత్వం అని తెలిపారు. వంద రోజులలో కూటమి ప్రభుత్వం చేసిన కార్యక్రమాలను వివరించారు. అలాగే భవిష్యత్ లో ఈ గ్రామం లోని యువతి యువకులకు అవసరమయ్యే అన్ని రకాల కార్యక్రమాలు చేపడతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు ఎంపీపీ వెంకట రాజారాం కూటమి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.



### బీచ్ పర్యాట కేంద్రంగా

# తీర్చిదిద్దుతా

◆ రెండు కోట్ల అంచనా వ్యయంతో శంకుస్థాపన ఎమ్మెల్యే ఆనందరావు









**ఉప్పలగుప్తం (నవభూమి)** ఎస్ యానం బీచ్ పర్యాటక కేంద్రంగా సుమారు రూ 2 కోట్ల అంచనా వ్యయంతో తీర్చిదిద్దడం జరుగుతుందని స్థానిక శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు పేర్కొన్నారు. శుక్రవారం ఎస్.యానం బీచ్ వద్ద ఆడిటోరియం, రెస్టారెంట్, బీచ్ పార్కు మరియు వివిధ అభివృద్ధి పనులకు భూమి పూజ శంకుస్థాపన శిలాఫలకాన్ని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ బీచ్ ను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడం వల్ల స్థానికంగా ఉపాధి అవకాశాలు ప్రత్యక్షంగా పరోక్షంగా మెరుగవుతాయని సూచించారు. పర్యాటక రంగాన్ని ప్రోత్సహించే దిశగా ప్రభుత్వాన్ని పర్యాటక మంత్రిని జిల్లా కలెక్టర్ గారిని ఒప్పించి పర్యాటక అభివృద్ధికి శ్రీకారం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. పెద్ద ఎత్తున సముద్రపు పోటు వాటర్ కలిగిన ఇంత పెద్ద బీచ్ స్థానికంగా ఎక్కడా లేదని, స్థానికంగా పర్యాటకాన్ని ప్రమోట్ చేస్తే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. ఆదివారం మరియు సెలవు దినాలలో బస్సు సర్వీసును కూడా పునరుద్ధరించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. స్థానికంగా ఉన్న కట్టడాలను రీ మోడలింగ్ చేస్తూ రెండు ఎకరాల భూములలో ఆహ్లాదకరమైన పార్కును పర్యాటకుల నిమిత్తం నిర్మించడం జరుగుతుందన్నారు. వేదాంతం వారి సామాజిక కార్పొరేట్ నిధులతో బ్రిడ్జి నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం పర్యాటక రంగ దినోత్సవం పురస్కరించు కొని కోటి రూపాయల అంచనా వ్యయంతో పంచాయతీరాజ్ ద్వారా చేపట్టనున్న పనులకు శంకుస్థాపన భూమి పూజ కార్యక్రమాలు నిర్వహిం చామన్నారు. ఎస్.యా నంలో టూరిజం పరంగా ఒక ఆస్తి సృష్టించబడి ఎంతో మందికి జీవనోపా దులు కల్పించగలదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ గ్రామస్తులు సహకారంతో ఈ ప్రాంతం అభివృద్ధికి అవకాశాలు మెరుగుపడ నున్నాయన్నారు. గ్రామ స్తులకు ప్రాంతాన్ని క్లీనింగ్ ఎల్లప్పుడూ ఉంచాలని అప్పుడే పర్యాటకులు ఆకర్షితులు అవుతారని ఆయన సూచించారు. 24/7 ఈ ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచాలని ఆయన గ్రామస్తులకు సూచించారు. పంచాయ తీ అధికారుల పర్యవేక్షణ లో నిత్యం పరిశుభ్రతను పాటించాలన్నారు. అదేవి ధంగా భద్రత కూడా అంతే ముఖ్యమని ఆయన తెలిపారు . ఈ ప్రాంత సర్వేలో కూడా గ్రామస్తులు తోడ్పాటును అందించాలన్నారు. వివి ధ కట్టడాలునిర్మించడానికి కార్యాచరణ ప్రణాళికలు రూపొందించడం జరిగిం దని తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధికి పర్యాటక పరంగా నాంది పలకడం సంతోషదాయకమన్నారుఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారి కేస్వర్ధన్ రెడ్డి ,గ్రామ సర్పంచ్ జోగి రాజేశ్వరి రాజా.టిడిపి నాయకులు మెట్ల రమణబాబు, దెందుకూరి సత్తిబాబురాజు. సర్పంచ్ చిక్కం పెదబాబు,అరిగేల ముసలయ్య, రైతు నాయకులు సత్యనారాయణ, ఎంపీటీసీ పెట్టా అప్పారావు, దంగేటి చిట్టిబాబు, పలచొళ్ళ పద్మనాభం, అయితా బత్తుల రాజశేఖర్ , దేశం శెట్టి లక్ష్మీనారాయణ, బ్రొర్ర ఈశ్వరరావు,లంకె భీమరాజు, అయితా బత్తుల అజయ్ , మల్లాడి రమణ, బూసి బుజ్జిదొర, పెమ్మిరెడ్డి సురేష్, కోటిపల్లి రాజా,పెయ్యిల దుర్గారావు. చిక్కం సూర్యమోహన్, చిక్కం కాసు, మధుర నరసింహమూర్తి, అర్ధాని శ్రీనివాసరావు, అయితా బత్తుల మీరాకుమార్, పంచాయతీరాజ్ డిఇ రాజ్ కుమార్. సెక్రెటరీ సాయి,తదితరు లు పాల్గొన్నారు.

## పాలసంఘం మహాజన సభసమావేశం

◆ అధ్యక్షులు వెంకట కృష్ణారావు ఆధ్వర్యంలో

◆ ఇద్దరు పాలక వర్గం సభ్యులు ఎన్నిక

**మాడుగుల సెప్టెంబర్ 28 నవభూమి** మాడుగుల లో స్థానిక పాల డైరీ లో పాల సంఘం మహాజన సభ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం పాల సంఘం అధ్యక్షులు పాము వెంకట కృష్ణా రావు ఆధ్వర్యం లో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశం లో ముందుగా ఈ సంవత్సరం జమా ఖర్చులు పాల సంఘం సెక్రటరీ గండి జోగి నాయుడు వివరించడం జరిగింది. ఈ సమావేశం లో ఖర్చులు సభ ఆమోదం తెలిపింది. ఈ సమావేశం అనంతరం పాలక వర్గం లో ఇద్దరు పాలక వర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశం లో పాలక వర్గ సభ్యులు గా బండారు వరలక్ష్మి మరియు పంచాడ కేశవరావు ను సంఘం అధ్యక్షులు పాము వెంకట కృష్ణా రావు ఆధ్వర్యం లో ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో మాజీ అధ్యక్షులు బొడ్డేటి గంగాధర రావు , ఆర్లి రాజు , గండి జగన్నాథం సెక్రటరీ గండి జోగి నాయుడు , గండి రవి కుమార్ , మామిడి సత్తిబాబు తురుబిల్లి కొండ బాబు , కర్రి వెంకట రావు తదితరులు పాల్గొన్నారు.



## మాడుగుల తహసీల్దార్‌గా రమాదేవి



**మాడుగుల సెప్టెంబర్ 28 నవభూమి** నియోజక వర్గ కేంద్రం మాడుగుల తహసీల్దార్ గా కె.రమాదేవి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.ముందుగా గ్రామ ఉత్తరాంధ్ర ఆరాధ్య దేవత శ్రీ మాడుగుల మోద కొండమ్మ ను దర్శించుకొని అనంతరం కార్యాలయానికి చేరుకొని బాధ్యతలు స్వీకరించారు.ఈమెకు కార్యాలయ సిబ్బంది డిప్యూటీ తహశీల్దార్,వి.ఆర్.ఓ లు , డీలర్లు స్వాగతం పలికి మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.ఈమె విశాఖ ఆర్డీఓ కార్యాలయం నుంచి బదిలీ పై ఇక్కడకు వచ్చారు.ఇప్పటి వరకు ఇక్కడ తహసీల్దార్ గా పని చేసిన పి.వి.రత్నం బదిలీ పై అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం భూ సెక్షన్ కు బదిలీ అయ్యారు.


## జాతీయ స్థాయి సబ్ జూనియర్ ఖోఖో పోటీలకు కోసిగి విద్యార్థి ఎంపిక



**కోసిగి సెప్టెంబర్ 27 (నవభూమి )** కోసిగి జిల్లా పరిషత్తు బాలుర ఉన్నత పాఠశాల లో 9వ తరగతి విద్యార్థి బాలాజీ అనే విద్యార్థి జాతీయ స్థాయి సబ్ జూనియర్ ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు హైస్కూల్ హెచ్ ఎమ్ ఖలీల్ అమ్మద్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 15వ తేదీన ప్రకాశం జిల్లా పంగులూరు లో జరిగిన రాష్ట్రస్థాయి ఖోఖో సబ్ జూనియర్స్ పోటీలలో జాతీయ స్థాయి సబ్ జూనియర్ ఖోఖో పోటీలకు ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. ఈనెల 27 నుండి వచ్చేనెల 1వ తేదీ వరకు జార?ండ్ రాష్ట్రంలోని రాంచీ పట్టణంలో జరుగు నేషనల్ పోటీలలో పాల్గొంటున్నారన్నారు.జాతీయ స్థాయికి ఎంపికైన బాలాజీ కు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖలీల్ అహ్మద్, పిటి శ్రీరాములు మరియు ఉపాధ్యాయ బృందం కోసిగి గ్రామానికి చెందిన సీనియర్ కోకో క్రీడాకారులు బాలకృష్ణ మరియు ఈరన్న విద్యార్థిని అభినందించడం జరిగింది..

## పోలీసు సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యం: ఎస్పీ

**కడప –నవభూమి:** పోలీసు సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు ఎస్పీ హర్షవర్ధనరాజు తెలిపారు. గురువారం సాయంత్రం స్థానిక ఉమేశచంద్ర కల్యాణ మండపంలో మూడు రోజులుగా విజయవాడ మణిపాల్ హాస్పిటల్స్ సహకారంతో ఏర్పాటు చేసిన రొమ్ము, గర్భాశయ క్యాన్సర్ ఉచిత స్క్రీనింగ్ పరీక్షల ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహిళా పోలీసు సిబ్బంది, వారి కుటుంబాల్లోని మహిళలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలన్నారు.విధుల్లో నిమగ్నమై సకాలంలో వైద్యపరీక్షలు చేయించుకోలేని సిబ్బంది మెడికల్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ము న్ముందు మరిన్ని మెడికల్ క్యాంపులు నిర్వహిస్తామన్నారు. క్యాంపు ఏర్పాటుకు సహకరించి మణిపాల్ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ కంటిపూడికి, రేడియేషనల్ ఆంకాలజిస్ట్ స్పెషలిస్ట్ వైద్యులు డాక్టర్ దివ్య, రామ్‌చక్రవర్తి, సిబ్బందిని అభినందించారు. అలాగే ఏఆర్ అదనపు ఎస్పీ ఎస్ఎసవీ క్రిష్ణారావు, అదనపు ఎస్పీ (అడ్మిన) కె.ప్రకాశబాబు, పోలీసు సంక్షేమ ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ మేరిసుజాత, పోలీసు అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేశ, ఉపాధ్యక్షుడు ఉప్పుశంకర్, మహిళా ఎస్ఐలు పావని, నస్రిన, మహిళా కానిస్టేబుళ్లు లక్ష్మీదేవి, మాధవీలత, క్రిష్ణవేణిలలలను కూడా ఎస్పీ అభినందించారు.



## ప్రతి ఒక్కరు బిజెపి సభ్యత్వాన్ని తీసుకోవాలి

- హైకోర్టు సీనియర్ అడ్వకేట్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పురుషోత్తం రెడ్డి
- కౌతాళం కి 100 పడకల హాస్పిటల్ ను మంజూరు చేయిస్తా
- దేశ అభివృద్ధి బిజెపి ప్రభుత్వంతోనే సాధ్యం



**కౌతాళం, సెప్టెంబర్27(నవభూమి న్యూస్):** ప్రతి ఒక్కరు బిజెపి సభ్యత్వాన్ని తీసుకోవాలని, దేశ అభివృద్ధి బిజెపి ప్రభుత్వంతోనే సాధ్యమని హైకోర్టు సీనియర్ అడ్వకేట్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పురుషోత్తం రెడ్డి అన్నారు. ఈ మేరకు మండల కేంద్రమైన కౌతాళంలోని అక్కమ్మ తోటలో శు క్రవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి హైకోర్టు సీనియర్ అడ్వకేట్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పురుషోత్తమ రెడ్డి మరియు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కమ్మ తోట రామకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ దేశం మొత్తం మీద బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతుందని అందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కర్నూలు జిల్లా మరియు మంత్రాలయం నియోజకవర్గంలో ఎక్కువ శాతం సభ్యత్వ నమోదు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నమన్నారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరూ దేశం అభివృద్ధి కోసం బిజెపి సభ్యత్వం తీసుకోవాలన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దేశం మొత్తం మీద 20 కోట్ల మందితో సభ్యత్వాలు చేయాలని బిజెపి ప్రభుత్వం 11 సంవత్సరాలు దేశ అభివృద్ధి కోసం పనిచేసిందని, రాబోయే రోజుల్లో కూడా దేశ అభివృద్ధి కోసం, ప్రజల కోసం ఇంకా ఎన్నో సేవలు అందించేందుకు భారతీయ జనతా పార్టీ ముందుకు వెళుతుందన్నారు. అదేవిధంగా గత ప్రభుత్వం ఐదు సంవత్సరాలలో చేయలేని అభివృద్ధి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 100 రోజుల్లోనే ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ముఖ్యంగా కౌతాళం మండలానికి 100 పడకల హాస్పిటల్ ను మంజూరు చేయిస్తానని, ఇక్కడ ప్రజలు ఆరోగ్య సమస్యలతో ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యలన్నిటిని బిజెపి ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ దృష్టికి తీసుకు వెళ్తామన్నారు. ఆయనను కౌతాళం మండలానికి తీసుకొని వచ్చి వంద పడకల హాస్పిటల్ ను మంజూరు చేయిస్తానని తెలిపారు. ఇంకా ఏమైనా సమస్యలుంటే మా దృష్టికి తీసుకొని రావాలని, ఆ సమస్యలను పరిష్కరించే దిశగా మేము పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కమ్మ తోట రామకృష్ణ, బిజెపి నాయకులు రామాంజనేయులు, లింగన్న, బాధినేహాల్ ప్రకాష్ మరియు రమేష్, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కోసిగి కాలేజీలోను, మోడల్ స్కూల్లోనూ ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరిస్తాం

- ఎంపీ నాగరాజు మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి

**కోసిగి సెప్టెంబర్27 ( నవభూమి )** మండల కేంద్రమైన కోసిగి లో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని, అలాగే మోడల్ స్కూల్లో పై కప్పు ఊడి పడడంతో భయబ్రాంతులకు గురైన విద్యార్థులకు ధైర్యం చెప్పి సంబంధిత అధికారులకు ఫోన్ చేసి మోడల్ స్కూల్ సమస్యను త్వరలోనే పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీ బస్తిపాటి నాగరాజు ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి లు తెలిపారు.ఈ సందర్భంగా వారు జూనియర్ కళాశాలను, మోడల్ స్కూల్ ను సందర్శించారు.ఈ సందర్భంగా జూనియర్ ఇంటర్ కాలేజ్ కు చుట్టూ ప్రహరీ గోడ కావాలని విద్యార్థులు మరియు కాలేజి సిబ్బంది ఎంపీ బస్తీపాటి నాగరాజు ను మరియు మంత్రాలయం టిడిపి ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి ని కోరగా వారు సానుకూలంగా స్పందించి త్వరలోనే ప్రహరీ గోడకు కావలసిన ఎస్టిమేషన్ వేయించి, నిర్మిస్తామని అలాగే మోడల్ స్కూల్ లో ఉన్న సమస్యను తీరుస్తామని గట్టి హామీ ఇవ్వడం జరిగింది.. ఈ కార్యక్రమం లో టీడీపీ నవ యువ నాయకులు ఎన్. రాకేష్ రెడ్డి గారు,బిజెపి ఇంచార్జ ఎన్. విష్ణువర్ధన్ రెడ్డి జనసేన ఇంచార్జ్ లక్ష్మన్న పార్లమెంట్ ఉపాధ్యక్షులు ముత్తురెడ్డి మాజీ డిసిసి నీటి సంఘం అధ్యక్షులు పల్లెపాడు రామిరెడ్డి , మండల కన్వీనర్ జ్ఞానేష్ ,వక్రని వెంకటేష్, శ్రీరామకోటి మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .



## ఘనంగా జనసేన యువ నాయకులు సూర్య మోహన్ నాయకులు జన్మదిన వేడుకలు





**ఉప్పలగుప్తం( నవభూమి)** ఉప్పలగుప్తం గ్రామపంచాయతీ పరిధి జనసేన సీనియర్ యువ నాయకుడు చిక్కం సూర్యమోహన్ 48 వ జన్మదిన వేడుకలు ఆయన స్వగృహం నందు శుక్రవారం కుటమి నాయకులు కార్యకర్తల సమక్షంలో ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కోనసీమ జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షులు దేశం శెట్టి లక్ష్మీనారాయణ, పెయ్యాల దుర్గారావు, రవణం మధు, ఆకుల సూర్య మూర్తి, మధుర నరసింమూర్తి, వార్డు సభ్యులు చిక్కం రాము, చిక్కం ప్రసాద్, గ్రామ కమిటీ అధ్యక్షులు చిక్కం కాసు, సలాది శ్రీనివాసరావు, నామాడి వెర్రియ్య, నూకల వేణు, రాయి శివ, సుద ప్రసాద్ , పిల్ల శ్రీకాంత్ ,కుంచే రాజేష్, కుంచె మోహన్, మధుర శ్రీను, మధుర నాగార్జున,నాగ బత్తుల కొండబాబు, మధుర రాజేష్, చిక్కం రాజా, సలాది శివ తదితరులు పాల్గొన్నారు

## సీఎం చంద్రబాబుతోనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి

**సీకేదిన్నె, –నవభూమి:** సీఎం చంద్రబాబుతోనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి సాధ్యమని కమలాపురం ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణచైతన్యరెడ్డి అన్నారు. గురువారం చింతకొమ్మదిన్నె మండలం కొలుములపల్లె గ్రామ సచివాలయం వద్ద 'ఇది మంచి ప్రభుత్వం' గ్రామ సభ నిర్వహించి పోస్టర్లను ఆవిష్కరించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది చాలా మంచి ప్రభుత్వం ఎందుకంటే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సంక్షోభంలో ఉన్నప్పటికి సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లలా భావించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చర్యలు తీసుకుంటున్నారన్నారు. కొప్పర్తి పారిశ్రామిక వాడలో అభివృద్ధిని పరుగులు పెట్టించేందుకు కేంద్ర ప్రభుత్వ సహకారంతో రూ.2,150 వేల కోట్లు మంజూరు చేయించారన్నారు. అలాగే స్వర్ణాంధ్ర 2047 కార్యక్రమంలో ప్రజల అవసరాలను గుర్తించి ప్రణాళికలు రూపొందించుకుని అభివృద్ధికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. టీడీపీ మండల ఇన్‌చార్జి క్రిష్ణారెడ్డి, మోహన్‌బాబు, వెంకటసుబ్బయ్య, డీవీ, మహేంద్ర, సుబ్బారెడ్డి, రాజా, జనసేన నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, రెడ్డిప్రసాద్, మండల స్పెషల్ ఆఫీసర్ చాంద్‌బాష, తహసీల్దారు రాజేశ్వరరావు, ఎంపీడీఓ శ్రీధర్, ఎంఈవోలు వెంకటరామిరెడ్డి, రమాదేవి, వివిధ అధికారులు, నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# అభివృద్ధి దిశగా రాష్ట్రం

**నందికొట్కూరు, –నవభూమి:** గత ఐదేళ్ల వైసీపీ పాలనతో సంక్షోభంలో ఉన్న రాష్ట్రం నేడు కూటమి ప్రభుత్వ పాలనలో సంక్షేమం, అభివృద్ధి దిశగా పయనిస్తోందని ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. గురువారం నందికొట్కూరు పట్టణంలోని ప్యారడైజ్ ఫంక్షన్ హాల్‌లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ బేబి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎమ్మెల్యే తో పాటు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, వైస్ చైర్మన్ రబ్బాని, టీడీపీ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, కౌన్సిలర్లు నాయకులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ఐదేళ్ల కాలంలో ఒక్క ఉపాధ్యాయ పోస్టు భర్తీ చేయలేదన్నారు. వైసీపీ హయాంలో అన్న క్యాంటీన్లను జగన్ నిలుపుదల చేశారన్నారు. అయితే నేడు కూటమి ప్రభుత్వం అన్నా క్యాంటీన్లను పునఃప్రారంభించి పేదల కడుపు నింపుతోందన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేసి రైతులలో నెలకొన్న భయాందోళనలను చంద్రబాబు తొలగించారన్నారు. మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లను ఇస్తామన్న హామీని దీపావళి నుంచి అమలు చేస్తారని చెప్పారు. కూటమి ప్రభుత్వం వంద రోజుల్లో ఎన్నో సంక్షేమ, అభివృద్ధి పథకాలకు శ్రీకారం చుట్టిందన్నారు. ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేసే దిశగా చంద్రబాబు నాయుడు అడుగులు వేస్తున్నారన్నారు. ఐసీడీఎస్ ఏపీడీ కోటేశ్వరమ్మ, బీజేపీ నాయకుడు దామోదర్‌రెడ్డి, జనసేన నాయకుడు నల్లమల రవికుమార్, కౌన్సిలర్లు జాకీర్ హుస్సేన్, భాస్కర్‌రెడ్డి, మందడి వాణి, సుమలత, చాంద్‌బాష, లాలు ప్రసాద్, టీడీపీ నాయకులు ముర్తుజావలి, వేణుగోపాల్, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. జూపాడుబంగ్లా: మండలంలోని తర్తూరు, పారుమంచాల గ్రామాల్లో గురువారం 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమాన్ని




నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి రామ్మోహన్‌రెడ్డి, రమణారెడ్డి అన్నారు. మాజీ ఎంపీపీ వెంకటరమణారెడ్డి, సర్పంచ్ ప్రకాశం, నాయకులు నబీరసూల్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. పాములపాడు: మండలంలోని క్రిష్ణారావుపేట గ్రామంలో 'ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి స్టిక్కర్లు అతికించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు రామకృష్ణ, సన్ని, జనార్దన్, ప్రసాద్, వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు. కొత్తపల్లి: నందికుంట గ్రామంలో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమాన్ని నిర్వహించారు. బీజేపీ సీనియర్ నాయకుడు మల్లెల కృష్ణారెడ్డి, గ్రామ టీడీపీ నాయకులు జహరుల్లా, మధుసూదన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, వీఆర్వో కృష్ణారెడ్డి షమీవుల్లా, మహేష్, ప్రవీణ్ కుమార్, సచివాలయ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు. నంద్యాల రూరల్: పేదల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం పాలన చేస్తోందని టీడీపీ రాష్ట్ర యువ నాయకుడు ఎన్ఎండీ ఫయాజ్ అన్నారు. గురువారం నందమూరినగర్‌లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు మున్సిపల్ కమిషనర్ నిరంజన్‌రెడ్డి, టీడీపీ నాయకులు కరపత్రాలు విడుదల చేశారు. కార్యక్రమంలో 37వ వార్డు టీడీపీ ఇన్‌చార్జి, మాజీ కౌన్సిలర్ మామిడి ఉషారాణి, నాగరాజ్ కుమార్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు మణియార్ ఖలీల్, కౌన్సిలర్ నాగార్జున, తాటికొండ బుగ్గరాముడు, టీడీపీ నాయకులు, మున్సిపల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. మహానంది: గాజులపల్లి ఆర్ఎస్, యి.బొల్లవరం, అల్లీనగరం, శ్రీనగరం గ్రామాల్లో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమాన్ని నిర్వహించారు. టీడీపీ మండల అధ్యక్షుడు మధు, గాజులపల్లి ఆర్ఎస్ సర్పంచ్ అస్లాం బాషా, టీడీపీ నాయకులు శ్యామల జనార్దన్‌రెడ్డి, శ్రీనివాసులు యాదవ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. బండిఆత్మకూరు: బి.కోడూరు గ్రామం లో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీశైలం ట్రస్టు బోర్డు మాజీ డైరెక్టర్ డాక్టర్ భరద్వాజశర్మ, బాలుడు,చలమయ్య, కార్యదర్శి జ్యోతి పాల్గొన్నారు.

### కౌలు రైతులకు రుణాల మంజూరులో..

# రబీ నుంచి ప్రత్యేక విధానం

**ఏలూరు –నవభూమి:** రాష్ట్రంలో కౌలు రైతులకు పంట రుణాలు అందించడంలో మరింత మేలు జరిగేలా వచ్చే రబీ సీజన్ నుంచి ప్రత్యేక విధానాన్ని తీసు కొస్తామని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌరసంబం ధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. కలెక్ట రేట్‌లో గురువారం బ్యాంకర్ల జిల్లా స్థాయి సమీక్షలో పాల్గొన్న అనం తరం విలేకరులతో మాట్లాడుతూ 'వ్యవసాయ రంగంలో 80 శాతానికి పైగా కౌలు రైతులు సాగు చేస్తు న్నారని, అయినప్పటికీ వార్షిక రుణ ప్రణా ళికలో ప్రాధా న్యత రంగాలకు రూ.16 వేల కోట్లు రుణ లక్ష్యం కాగా, కౌలు రైతులకు అందులో కేవలం ఒకశాతం రూ.240 కోట్లు లక్ష్యానికి గాను కేవలం రూ.101 కోట్లు పంట రుణాలుగా అందిం చడం బాధాకరమైన విషయం. గత ప్రభుత్వం కౌలు రైతులకు గుర్తింపు కార్డుల జారీలో భూ యజ మాని అంగీకారం ఉండాలని పెట్టిన నిబంధనతో కౌలు రైతులకు రుణాలు అందిం చడంలో బ్యాంకర్లకు సాంకేతిక సమస్యలు ఎదురవుతున్నాయి. 2014%–%19 టీడీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో 18 లక్షల మందికి పైగా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు జారీ చేస్తే , గత ప్రభుత్వం కేవలం 8 లక్షల మంది కౌలు రైతులకు మాత్రమే గుర్తింపు కార్డులు జారీ చేసింది. గత ప్రభుత్వం చేసిన తప్పును సరిదిద్ది భూ యజమాని అంగీకారంతో పని లేకుండా వ్యవసాయాధికారులు క్షేత్ర స్థాయిలో కౌలు రైతులను గుర్తించి భూ యాజమాన్య హక్కులకు భంగం కలుగకుండా గుర్తింపు కార్డులు జారీ చేస్తారు. ఆ కార్డును పరిగణలోకి తీసుకుని బ్యాంకర్లు రుణాలు అంది స్తారు. చిన్న, మధ్యతరహా పారిశ్రామిక వేత్తలకు రుణాలు అందించి జిల్లాలో పారిశ్రామికాభివృద్ధికి బ్యాంకర్లు సహకరిస్తున్నారు. వ్యవసాయం, అనుబంధ రంగా లకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం లో రూ.16,500 కోట్ల లక్ష్యానికి గాను మొదటి త్రైమాసికంలో రూ.3,223 కోట్లు రుణాలు గా అందించారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు సెక్యూరిటీగా నాలా వంటి నిబంధ నలు లేకుండా వ్యవసాయ భూమిని అంగీకరించాలని రాష్ట్ర బ్యాంకర్ల కమిటీని కోరుతున్నాం. ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకం ద్వారా చేతి వృత్తుల వారికి బ్యాంకులు రుణాలు అందిస్తు న్నాయి. ప్రభుత్వ రంగ బ్యాంకులే కాకుండా ప్రైవేటు బ్యాంకులు సామాజిక బాధ్యతతో చిరు వ్యాపా రులకు ముద్ర రుణాలు అందించాలి' అన్నారు. కలెక్టర్ వెట్రిసెల్వి, ఎమ్మెల్యే బడేటి చంటి తదితరులు పాల్గొన్నారు.



## మండలాలు, గ్రామాల అభివృద్ధికి కృషి చేయండి



**మంత్రాలయం, –నవభూమి:** గ్రామాల్లో అభివృద్ధికి అధికారులు కృషి చేయాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ఆదేశించారు. గురువారం రాత్రి మంత్రాలయం ఎంపీడీవో కార్యాలయంలో ఇన్‌చార్జి ఎంపీడీవో ప్రభావతి దేవి, తహసీల్దార్ రవి అధ్యక్షత అధికారులతో సమావేశం నిర్వహించారు. తాగునీరు, విద్యుత్, వ్యవసాయం, రోడ్లు, విద్య, వైద్యం, శిశు సంక్షేమం, పౌరసరఫరా, గ్రామాల్లో గృహ నిర్మాణాలపై చర్చించారు. కూటమి ప్రభుత్వం వంద రోజుల పాలనలో సాదించాల్సిన ప్రగతి, పనులపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలన్నారు. గ్రామాల అభివృద్ధిపై నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు. ఏవో జీరగణేష్, పీఆర్ ఏఈఈ నరసింహులు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వేదస్వరూప, వైద్యాధికారులు సురేష్, అశోక్ కుమార్, ఏపీవో తిమ్మారెడ్డి, ఈసీ శ్రీనివాసులు, రామయ్య, ఆనంద్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు భాగ్యలక్ష్మిబాయి, నాగలక్ష్మి, ఎంఈవోలు మైనుద్దీన్, రాగన్న పాల్గొన్నారు.

## స్వచ్ఛ నగరాల జాబితాలో సిక్కోలును చేరుద్దాం

**శ్రీకాకుళం –నవభూమి:** దేశంలో స్వచ్ఛ నగరాల జాబితాలో సిక్కోలు ఉండాలన్న లక్ష్యంతో అందరూ సమష్టిగా పనిచేయాలని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం ఉ మారుద్ర కోటేశ్వరస్వామి ఆలయం వద్ద ఉన్న నా గావళి నదీ తీరంలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గొండు శంకర్, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌లతో పాటు ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి, జేసీ ఫర్మాన్‌అహ్మద్ ఖాన్ నది తీరంలో పేరుకుపోయిన వ్యర్థాలను సేక రించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లా డుతూ.. నదులు దైవాలతో సమానమని జిల్లాలో ఉన్న నదుల పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందన్నారు. నాగావళి నది ప్రవహించే ఒడ్డున సుందరమైన పార్కులు, చక్కని రహదారి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కలెక్టర్ మాట్లా డుతూ.. నగరం నుంచి వచ్చే మురుగు శుభ్రపరిచి నాగావళి నదిలోకి విడిపెట్టేందుకు చర్యలు తీసుకుం టున్నామన్నారు. వ్యర్థాలు నదిలో వెయొద్దని, శానిటేషన్ సిబ్బందికి అందించాలన్నారు. సుం దర శ్రీకాకుళం కోసం అక్టోబర్ 2 వరకు స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలు చేస్తు న్నా మన్నారు. ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి మాట్లాడు తూ.. ప్రజలు ఇంటితో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం రివర్వ్యూ పార్క్‌లో మొక్కలు నాటారు. కార్యక్రమంలో నగరపాలక కమిషనర్ పీవీవీడీ ప్రసాదరా వు, జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ ఉమా మహేశ్వరరావు, డీఎంహెచ్‌వో బి.మీనాక్షి, టీడీపీ నాయకులు మాదారపు వెం కటేష్, పీఎంజే బాబు, ఇప్పిలి తిరుమలరావు, శ్రీకాకుళం డీఎస్పీ సీహెచ్ వివేకానంద తదితరులు పాల్గొన్నారు. కాగా ఆ ప్రాంతంలో చెత్త వేయొద్దం టూ తమ చేతులతో గోడలకు రంగులు అద్దారు.



# ఎయిర్ పోర్టు ఏర్పాటుకు చర్యలు



**వజ్రపుకొత్తూరు:–నవభూమి:** భోగాపురం ఎయిర్ పోర్టు ఆరునెలలు ముందుగానే పూర్తి చేస్తామని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు తెలిపారు. జిల్లాలో ఎయిర్ పోర్టు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు, స్థల పరిశీలన కూడా జరుగు తుందన్నారు. గురువారం మంచినీళ్లపేటలో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రామ్మోహన్ మాట్లాడుతూ.. మూలపేట పోర్టును పూర్తి చేసి జిల్లాలో ఉద్యోగావకాశాలు కల్పించేందకు చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. వైసీపీ పాలనలో రాష్ట్రం అన్ని విధాలుగా వెనుకబడిపోయిందని ఆందోళన వ్యక్తంచేశారు. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, పలాస ఆర్డీవో భరత్‌నాయక్, మండల ప్రత్యేకాధికారి ఎం.రవికృష్ణ, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు. చంద్రబాబుతోనే సంక్షేమం కొత్తూరు: సంక్షోభం సమయంలోనూ సంక్షేమం అందించడం చంద్ర బాబుకే సాధ్యమని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు తెలిపారు. ఇరపాడు, ఆర్‌అండ్‌ఆర్ కాలనీ బిట్–3 గ్రామాల్లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కూటమి నాయకులు లోతుగెడ్డ తులసీవర ప్రసాదరావు, అగతముడి మాధవరావు, సర్పంచ్ శ్రీనివాసరావు పాల్గొన్నారు పాతపట్నం: రాష్ట్రంలో ఎన్డీఏ నేతృత్వంలో సుస్థిరపాలన సాగు తోందని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు తెలిపారు. రౌతులక్ష్మీపురంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. టీడీపీ మండలాధ్యక్షుడు పైల బాబ్జీ, అంపోలు మధు, సైలాడ సతీష్ పాల్గొన్నారు. వంద రోజుల్లోనే సంతృప్తికర పాలన గార: కూటమి ప్రభుత్వం వంద రోజుల్లోనే ప్రజలకు సంతృప్తికరమైన పాలన అందించడం జరిగిందని ఎమెల్యే గొండు శంకర్ అన్నారు. గురువా రం తోణంగిలో నిర్వహించిన 'ఇది మంచి ప్రభుత్వం'లో పాల్గొన్న ఆయన మాట్లాడారు. ఈ సందర్బంగా గ్రామంలో ప్రజలను కలిసి వందరోజుల పాలనపై కరపత్రాలు, స్టిక్కర్లు అందించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు, అభిమానులు అధికారులు పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమం కవిటి: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంతోనే ప్రజా సంక్షేమం సాధ్యమని ఎమ్మెల్యే బెందాళం అశోక్ అన్నారు. గురువారం కవిటిలో ఎంపీడీవో సూ ర్యనారాయణరెడ్డి అధ్యక్షతన జరిగిన 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వంద రోజుల పాలనలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా చంద్రబాబు పనిచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ మురళీమోహన్, జనసేన పార్టీ ఇన్‌చార్జి దాసరి రాజు, టీడీపీ నేతలు బి.రమేష్, ఎ.మధు, బి.కామరాజు, సర్పంచ్ పి.లక్ష్మణరావు పాల్గొన్నారు. వ్యవస్థలను చిన్నాభిన్నం చేసిన జగన్ ఆమదాలవలస: అన్ని వ్యవస్థలను మాజీ సీఎం జగన్ చిన్నాభిన్నం చేశారని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. గురువారం 13వ వార్డులో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ తమ్మినేని గీతా ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఇది మా మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. టీడీపీ నాయకులు తమ్మినేని విద్యాసాగర్, సంపతిరావు మురళీధరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ కూన అప్పలనాయుడు, బి.గౌరీపతి పాల్గొన్నారు. బూర్జ: రాష్ట్ర సంక్షోభంలోనూ సంక్షేమ పాలన అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కిందని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నా రు. పాలవలస గ్రామంలో నిర్వహించిన 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం ఆయన పాల్గొని మాట్లాడారు. ఇంటింటికి వెళ్లి రవికుమార్ కరపత్రాలు అందించారు. అనంతరం పాలవలస హైస్కూల్‌లో మొక్కలు నాటారు. అంగన్‌వాడీ సెంటర్‌లో పౌష్టికాహారం పరిశీలించారు. మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్, మాజీ జడ్పీటీసీ, ఏపీ మార్కెట్ ఫెడ్ డైరెక్టర్ ఆనెపు రామకృష్ణ, ఎంపీడీవో తిరుపతిరావు, ఏవో శ్రీనివాసరావు పాల్గొన్నారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం లావేరు: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. గురు వారం బెజ్జిపురంలో నిర్వహించిన 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందించి వివరించారు. కూటమి నాయకులు సురేష్, శ్రీనివాసరావు, మధుబాబు, శ్రీనివాసరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు. రణస్థలం: ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతిహామీని అమలు చేసే ప్రభుత్వం ఎన్డీఏ ప్రభుత్వమని, 100 రోజుల పాలనలో ప్రజలను అన్ని విధాలుగా సంతృప్తి పరిచామని ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. గురువారం జేఆర్ పురం పంచాయతీలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కూటమి నాయకులు లంక శ్యామలరావు, డీజీఎం ఆనంద రావు, పిషని జగన్నాథంనాయుడు, పిన్నింటి భానూజీనాయుడు, వడ్డాది శ్రీనివాసరావు, నారాయశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షం

**విశాఖపట్నం, –నవభూమి:** బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా విశాఖ జిల్లాలో బుధవారం రాత్రి నుంచి వర్షం పడుతోంది. గురువారం తీవ్రత మరింత పెరిగింది. ఉదయం నుంచి దఫదఫాలుగా పడుతూనే ఉంది. గురువారం ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ సీతమ్మధారలోనే 4.26 సెం.మీ. వర్షపాతం నమోదైంది. పద్మనాభంలో అత్యల్పంగా 5 మి.మీ. నమోదైంది. మొత్తం 11 మండలాల్లో సగటున 2.21 సెం.మీ. కురిసింది. ఈ భారీ వర్షానికి పూర్ణామార్కెట్ జలమయమైంది. వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బీచ్‌రోడ్డు పూర్తిగా నీటితో నిండిపోయింది. సందర్శకులు కరువయ్యారు. ఎంవీపీ కాలనీ, కేఆర్‌ఎం కాలనీ, ఇసుకతోట, తదితర ప్రాంతాల్లో గెడ్డల్లో నీరు రోడ్లపైకి వచ్చింది. చాలా కాలనీల్లో నీరు అపార్టుమెంట్ల సెల్లార్లలోకి ప్రవేశించింది. ఉద్యోగులు, విద్యార్థులు వర్షంలో తడుస్తూనే కార్యాలయాలు, విద్యాలయాలకు వెళ్లారు. శు క్రవారం కూడా వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. బుధవారం ఉదయం 8.30 నుంచి గురువారం ఉదయం 8.30 గంటల వరకు జిల్లాలో ఒక్కో మండలంలో సగటున 1.04 సెం.మీ. వర్షపాతం నమోదైంది.

